# ఎన్నికల శిక్షణ తరగతులను ప్రిసైడింగ్ అధికారులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 20, ప్రజాజ్యోతి

ఈనెల 27న జరగనున్న వరంగల్ - ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలలో భాగంగా ఎన్నికల సిబ్బందికి సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన

మిగతా 2 లో..






ప్రజాజ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 21 | మే | 2024 | పేజీలు : 4




2 లో

## పాఠశాల అడ్డాగా...

# ఇసుక అక్రమ వ్యాపారం..!

■ చర్ల, ప్రజాజ్యోతి

- రాత్రి వేళల్లో అక్రమంగా రవాణా..
- గోదావరి, తాలిపేరు నదులను తోడేస్తున్న వైనం
- నిత్యం వేల క్యూబిక్ మీటర్ల ఇసుక దోపిడి
- మామూళ్ళ మత్తులో అధికారులు..

ఏజెన్సీలోని జీవ నదులు ఇసుక అక్రమార్కులకు వరంగా మారాయి. ప్రజల ఇసుక అవసరాలను ఆసరాగా చేసుకుని దొడ్డిదారిన ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారు. చర్ల మండలంలోని ఏకలవ్య పాఠశాలను అడ్డాగా చేసుకొని ఇసుక అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. గోదావరి, తాలిపేరు నదుల నుండి అర్ధరాత్రి వేళలో ఇసుకను తీసుకువచ్చి పాఠశాల ఆవరణలో డంపు చేసుకుని అక్కడి నుండే రాచమార్గాన అమ్ముకుంటున్నట్లు మండల వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. ఏకలవ్య పాఠశాల పనులు నత్తనడకన సాగుతుండడంతో ఎవరికి అనుమానం రాకుండా ఇసుకను ఆ ప్రాంతంలో డంపు చేసుకొని రాత్రుల్లో ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నట్లు సమాచారం. ఒక్కో ట్రాక్టర్ కు రూ.1300 నుండి రూ.1500 వరకు అమ్ముకుంటూ జేబులు నింపుకుంటున్నారు. మండల వ్యాప్తంగా ఇసుక డంపులు దర్శనమిస్తున్నప్పటికీ అవి ఎక్కడ నుండి వచ్చాయి.! ఆ ఇసుకకు అనుమతులు ఉన్నాయా.? అని ప్రశ్నించిన అధికారే కరువయ్యాడు.

## విద్యావంతులు... విజ్ఞతతో ఆలోచించాలే..!

- రాకేష్ రెడ్డి గెలుపు ఖాయం
- అత్యధిక మెజార్టీ కోసమే పార్టీ శ్రేణుల కృషి
- విద్యావంతుల పక్షాన నిలిచేది రాకేష్ రెడ్డి
- తీన్మార్ మల్లన్నకు ఓట్లు వేసే ప్రయోజనం ఉండదు: మాజీ మంత్రి కేటీఆర్



2లో

## ఇద్దరు నిషేధిత మావోయిస్టు సభ్యుల లొంగుబాటు



4లో

## పట్టభద్రుల గొంతుకనవుతా...

- నేను ప్రశ్నించేది ప్రజల కోసమే
- రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసిన మోదీ
- రాష్ట్ర ఖజనాను ఖాళీ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం
- ప్రజా సమస్యలకు వేదికగా మారిన క్యూ న్యూస్
- తనపై 70 కేసులు పెట్టించిన ఘనత కేసీఆర్ దే
- పల్లా.. పట్టభద్రులకు సమాధానం చెప్పాలే..
- ఎమ్మెల్సీ పదవికి వన్నె తెస్తా: తీన్మార్ మల్లన్న




2లో

# పాఠశాల అడ్డాగా... ఇసుక అక్రమ వ్యాపారం..!



**చర్ల, మే 20, ప్రజాజ్యోతి**

నిత్యం వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను అక్రమంగా దోచుకుపోతుంటే అడపాదప దాడులు చేసి జరిమానా విధిస్తున్నారనే తప్ప శాశ్వత పరిష్కారం చేయడంలో అధికారులు విఫలమయ్యారని ప్రజలు చర్చించుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇసుక అక్రమ వ్యాపారంపై ఉక్కు పాదం మోపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కానీ ఆదేశాలు కొన్ని రోజులకే పరిమితమయ్యాయి. ప్రజల ఇసుక అవసరాల కోసం మండలంలో సొసైటీ ర్యాంపులను, మన ఊరు మన ఇసుక వంటివి ఏర్పాటు చేసి ఇసుక సరఫరా చేస్తున్నారు. ఇసుక అవసరాలు ఉన్న ఏ వ్యక్తులైన ప్రభుత్వానికి పన్నులు చెల్లించి రాజమార్గాన ఇసుకను సరఫరా చేసుకోవచ్చు కానీ ప్రజలు మాత్రం స్థానికంగా ఉన్న అక్రమార్కులకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం అధికారులు ప్రజలకు అవగాహన కల్పించకపోవడమేనని తెలుస్తోంది. ట్రాక్టర్ యజమానులు, దళారులు ఒక్కటై జీవనదులను బొందల గడ్డ గా మారుస్తూ నిత్యం ఇసుకను తోడేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అక్రమ ఇసుక వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల శిక్షణ తరగతులను ప్రిసైడింగ్ అధికారులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల

(మొదటి పేజీ తరువాయి)

కలిగి ఉండాలని తెలిపారు. 26వ తారీఖున శ్రీ రామచంద్ర ఆర్ట్స్ కాలేజ్ నందు అందరికీ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఉంటుంది అదేవిధంగా 27వ తారీఖున రిసెప్షన్ కూడా అక్కడే ఉంటుంది అని తెలిపారు. గత పార్లమెంట్ అసెంబ్లీ ఎలక్షన్లకు భిన్నంగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికల నందు ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీ వైస్ గా నెంబర్ ద్వారా ఓటు వేయవలసిందిగా పోలింగ్ స్టేషన్లో ఇచ్చిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్ అనే వాడవల్సిందిగా ఇంకా ఏ విధమైన నెంబర్లు కాని పేర్లు కానీ సిగ్నేచర్ లు కానీ రాయకూడదని తెలియజేశారు బ్యాలెట్ బాక్స్ ల ద్వారా బ్యాలెట్ పేపర్ ని నిలువుగా ముందు తర్వాత అడ్డంగా మడిచి బ్యాలెట్ పేపర్ను బ్యాలెట్ బాక్స్ లో వేయవలసిందిగా తెలియజేశారు. ముఖ్యమైన నిబంధనలు పట్ల అవగాహన కలిగి ఉంటే నమ్మకంతో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించవచ్చని కలెక్టర్ అన్నారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాల్లో పాటించాల్సిన నిబంధనలు, ఓటింగ్ కంపార్ట్మెంట్ రూపొందించడం, ఓటర్ గోప్యంగా తన ఓటు హక్కును యోగించుకునేందుకు అవకాశం కల్పించడం వంటి ఏర్పాట్లపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తీసుకోవలసిన చర్యలు, వారికున్న హక్కులు, బాధ్యతలను సంపూర్ణంగా తెలుసుకొని ప్రతి పోలింగ్ అధికారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగపరచుకొని తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బంది అందరూ ఫామ్ 12 ని ఉపయోగించుకొని ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకొనుటకుగాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుమ, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్, ట్రైనింగ్ నోడల్ అధికారి అలీమ్, డిఎల్ఎంటి పూసపాటి సాయి కృష్ణ, కిరణ్ కుమార్, పిఓ, ఏపిఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యావంతులు విజ్ఞతతో ఆలోచించాలే..!

**ఇల్లందు, మే 20, ప్రజాజ్యోతి:**

ఈ నెల 27న జరగనున్న ఖమ్మం –వరంగల్ – నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో విద్యావంతులు విజ్ఞాతతో అలోచించి బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. సోమవారం ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఇల్లందులోని జెకె సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ లో జరిగిన నియోజకవర్గ పట్టభద్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు ఖాయమని, పార్టీ శ్రేణులు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో విద్యావంతుల పక్షాన నిలిచేది కేవలం రాకేష్ రెడ్డి అన్నారు. తీన్మార్ మల్లన్న విద్యావంతుల వ్యతిరేఖి అని ఆరోపించారు. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా స్వల్ప ఓట్లతో అధికారం కోల్పోయామని, బిఆర్ఎస్ 39 సీట్లు సాధించినప్పటికి కేవలం సుమారుగా 1.5 శాతం తేడానే అన్నారు. గత పది సంవత్సరాల్లో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని పేర్కొన్నారు. పది సంవత్సరాల్లో 2 లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని, శాఖల వారీగా నిరూపిస్తామని సవాల్ చేశారు. గత 10 సంవత్సరాల్లో ఎంతో మందికి ఉపాది అవకాశాలు కల్పించినప్పటికీ తమ ప్రభుత్వం ప్రచారం చేసుకోలేదని గుర్తు చేశారు. గత ఎన్నికల సమయంలో యువత ఉద్యోగ అవకాశాలపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరిగిందని, దాని వల్లనే తమ పార్టీ ఓడిపోయినట్లు తెలిపారు. ఇల్లందుకు చేరువలో ఉన్న మహబూబాబాద్, కొత్తగూడెంలో జిల్లా కేంద్రాల్లో మెడికల్ కళాశాలల ఏర్పాటుకు కృషి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. వైద్య విద్యకు ఎక్కడికో వెళ్లి చదువుకునే అవకాశాల నుంచి జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ వైద్య కళాశాలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే రాష్ట్రంలో వరి ధాన్యం ఉత్పత్తితో దేశంలో అగ్రస్థానంలో తెలంగాణ అగ్రభాగాన నిలిచిందని గుర్తు చేశారు. నాట్లు వేసేటప్పుడు రైతు బంధు లేదని, ఓట్లు వేసేటప్పుడు రైతుబంధు ఇస్తున్న తీరు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిదర్శనమన్నారు. ఆరు నెలలు గడిచినా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో రైతు భరోసా, రైతు బంధు విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 6 గ్యారెంటీలో ఐదు అమలు చేశామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం జరుగుతుందన్నారు. పచ్చి అబద్దాలు చెప్పే ప్రభుత్వాన్ని పట్టభద్రులు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలిస్తామని ప్రగల్బాలు పలికి ఇప్పుడు కాలయాపన చేయడం ఏమిటని ప్రశ్నించారు. 30 వేల ఉద్యోగాలు ఇచ్చినమని చెపుతూన్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ ప్రభుత్వంలో సిద్ధంగా ఉన్న ఉద్యోగాలకు నియమక పత్రాలు ఇచ్చి తామే చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు. బ్లాక్ మైలర్, చీటర్ 56 కేసులు ఉన్న వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బరిలో నిలబెట్టిందని ఆరోపించారు. ఇల్లందులో వంద పడకల ఆసుపత్రి అమలును కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని పేర్కొన్నారు. సింగరేణిలో 24 వేల వారసత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ దే అన్నారు. సింగరేణిలో అదాని, మోడీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలుపులు తెరిచి పెట్టారని విమర్శించారు. పట్టభద్రులు అలోచించి బిఆర్ఎస్ అభ్యర్థి బిట్స్ పిలానీలో గోల్డ్ మేడల్ సాధించిన ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మహబూబాబాద్ జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# పట్టభద్రుల గొంతుకనవుతా...

**ఇల్లందు, మే 20, ప్రజాజ్యోతి:**

ఈనెల 27న జరగనున్న ఖమ్మం–వరంగల్–నల్గొండ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే పట్టభద్రుల గొంతుకనవుతానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. సోమవారం పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ప్రభుత్వాన్ని, పాలకులను ప్రశ్నించేది కేవలం ప్రజల కోసమేనన్నారు. గత పది సంవత్సరాల ప్రధాని మోదీ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి దేశ ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో మిగులు రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో వివిధ రంగాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వేదికగా క్యూ న్యూస్ నిలిచిందని తెలిపారు. గత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు తనపై ముఖ్యమంత్రి కేసీఆర్ 70 కేసులు పెట్టించారని పేర్కొన్నారు. 2021లో పట్టభద్రుల ఓట్లతో గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి తన స్వార్థ ప్రయోజనాల కోసం ఎమ్మెల్యేగా గెలిచి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినందున పట్టభద్రులకు పల్లా రాజేశ్వర్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. తనను ఎమ్మెల్సీగా గెలిపించి చట్టసభలకు వన్నె తెస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అమెరికా నుంచి వచ్చిన వారైనా అంతరిక్షం నుంచి వచ్చిన వారైనా గెలుపు తనదేనని ధీమా వ్యక్తం చేశారు. శాసనమండలి ఎన్నికల్లో తనని గెలిపిస్తే ఆ గెలుపు ప్రజల విజయమేనని తెలిపారు. తాను అమెరికాలో చదువుకున్న స్తోమత లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ప్రభుత్వ పాఠశాలలో మట్టిలో కూర్చొని చదువుకున్నానని పేర్కొన్నారు. వరంగల్లోని మారుమూల గ్రామాల ఉండే అరుంధతి అనే అమ్మాయిని తాను అమెరికాలో చదివిస్తున్నానన్నారు. తన కన్న బిడ్డ మాదిరిగా ఎవరు అనారోగ్యంతో బాధపడవద్దనే లక్ష్యంతో ఎంతో మంది బిడ్డలకు ఉచితంగా ఆపరేషన్ చేయించినట్లు తెలిపారు. క్యూ న్యూస్ ఆఫీసు నుండి ప్రభుత్వ కార్యాలయాలకు ఫోన్లు పోతే వెంటనే పనులు అయ్యేవని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగాల నోటిఫికేషన్ ఇస్తూ వేరే వ్యక్తులతో కోర్టులలో కేసులు వేయించి నిరుద్యోగులను మోసం, దోపిడీ చేయడం జరిగిందని విమర్శించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 17వేల దొంగ ఓట్లను సృష్టించి కేవలం 5000 ఓట్ల మెజార్టీతో పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలవడం జరిగిందన్నారు. 2021లో ఎమ్మెల్సీగా గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎవరికైనా కనిపించారా అని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఔట్సోర్సింగ్ కార్మికులు శ్రమ దోపిడి గురవుతున్నారని, త్వరలోనే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నా బిడ్డను ఏడిపించినవ్.. ఇప్పుడు నీ బిడ్డ సారతంలో జైలుకు పోయిందన్న విషయం మర్చిపోవద్దన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నిన అంతిమ విజయం తనదేనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ మువ్వా విజయ్ బాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర రావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, నాయకులు మూల మధుకర్ రెడ్డి, సిపిఐ, సీపీఎం, టిడిపి నేతలు దేవరకొండ శంకర్, ఎండి నజీర్ అహ్మద్, ఎస్. ఏ. నభి, ముద్రగడ వంశీ, ఐఎన్టియుసి నేత జె. వెంకటేశ్వర్లు, విద్యావంతులు ఎంసీ నాగిరెడ్డి, వెంకటస్వామి, సాగర్, రమేష్ గౌడ్, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు







**దుమ్ముగూడెం, మే 20, ప్రజాజ్యోతి**

దుమ్ముగూడెం మండలం గోవిందాపురం గ్రామంలో కొమరం భీమ్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగింది. కొమరం భీమ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ చిన్న బండి రేవు మరియు డీ కొత్తూరు తలపడగా చిన్న బండి రేవు విజయం సాధించింది. రన్నర్ గా ఢీకొత్తూరు, మూడో బహుమతి దేవరపల్లి నాలుగో బహుమతి పెద్ద బండి రేవు టీమ్ లకు బహుమతులు అందజేసిన భద్రాచలం నియోజకవర్గ శాసన సభ్యు లు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు. మాట్లాడుతూ క్రీడల పట్ల యువత ఆసక్తి చూపాలి. క్రీడల వల్ల ఆరోగ్యానికి మంచి శక్తి లభిస్తుంది అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం జడ్పిటిసి తెల్లం సీతమ్మ, ఎంపిపి రేసు లక్ష్మి , స్థానిక సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకటరమణ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమాచినేని వినీల్, మాజీ అధ్యక్షులు లంక అబ్బులు, దర్శి సాంబశివరావు, సీనియర్ నాయకులు కొమరం దమోదర్ రావు, గొల్ల పూడి కోరయ్య, సకినం సతీష్, యువజన కాంగ్రెస్ నాయకులు తెల్లం హరికృష్ణ, పొడియం జానీ, కంచు శ్రీధర్, గజేంద్ర, బెనర్జీ, మండల నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఏనుగుల రాకేష్ రెడ్డిని శాసనమండలికి పంపండి

**- పట్టభద్రుల యొక్క సమస్యలు తెలిసిన విద్యావంతుడు**
**- మార్నింగ్ వాకర్స్ ను కలిసి ఓట్లు అభ్యరించిన బీఆర్ఎస్ శ్రేణులు**



**భద్రాచలం, మే 20, ప్రజాజ్యోతి**

వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి మే 27న జరిగే గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డిని శాసన మండలికి పంపాలని భద్రాచలం బిఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని కళాశాల గ్రౌండ్ వద్ద పార్కుల వద్ద వాకింగ్ చేస్తున్న వాకర్స్ ను కలిసి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు మానే రామకృష్ణ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మానే రామకృష్ణ మాట్లాడుతూరానున్న పట్టభద్రుల ఎన్నికల్లో సమస్యలపై అవగాహన తెలిసిన వ్యక్తి చదువుకున్న విద్యావంతుడు రాకేష్ రెడ్డి అని అన్నారు. ఈ ఎన్నిక చాలా విజ్ఞానమైన ఎన్నికని విద్యావంతుడికి బ్లాక్ మెయిల్ చేసే వ్యక్తులకు బెదిరించే వ్యక్తులకు మధ్య జరిగే యుద్ధమని అన్నారు.. బ్యాలెట్ పేపర్లో 3 వ క్రమ సంఖ్యలో ఏనుగుల రాకేష్ రెడ్డి పేరు ప్రక్కన 1 నెంబర్ అంకెరాసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు(ధనం), ఆకోజు సునీల్ కుమార్జం ,పట్టాభి,మండల నాయకులు దానియేలు ప్రదీప్ , గురిజాల వెంకటేశ్వరు, హిమాం ఖాసీం అంబటి కర్ర కృష్ణ, బూత్ కమిటీ సభ్యులు సుబ్బారావు, సమర్ కుమాం, రంజిత్,సలోమి, మరియమ్మ. తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన గురుకుల మహిళ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**- టీపీసీసీ ఎస్టీసెల్ స్టేట్ కోఆర్డినేటర్ తెల్లం నరేష్ డిమాండ్**

**భద్రాచలం, మే 20, ప్రజాజ్యోతి**



భద్రాచలం కేంద్రంగా గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ తెల్లం నరేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇంటర్ లో గిరిజన గురు కుల మహిళ కళాశాల ఉందని, డిగ్రీ కళాశాల లేకపోవ డంతో ఇంటర్ ఇక్కడ చదివిన పిల్ల లంతా సుదూర ప్రాంతాలకు వెళ్లి చద వాల్సిన గత్యంతరం ఏర్పడిం దని తెలిపారు. దానివల్ల దూర, ఆర్థిక భారం పెరిగి పిల్లలు ఇంటర్ తోనే చదువు ఆపేస్తున్నారని వెల్లడించారు. వ్యవసాయ కూలీలుగా మారాల్సిన దుస్థితి ఏర్ప డిందన్నారు. ఈ నేపథ్యంలో భద్రాచలంలో మహిళా గిరిజన డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయా లని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా డిగ్రీ కళాశాల అనేది ప్రతి ఎన్నికల సందర్భంగా నినాదంగానే మిగిలింది అన్నారు. ఇకనైనా మహిళా డిగ్రీ కళాశాల ఏర్పా టుకు సంబంధించి ఉన్నతాధికారులు చొరవ చూపాలని ఇం దుకు సంబం ధించిన నివేదికలు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని ఆయన కోరారు. ఈ విషయమై త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు పేర్కొన్నారు.

## సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ సభ్యులు

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి "తీన్మార్ మల్లన్న" గెలుపు కొరకు అన్ని విభాగాలు కష్టపడాలి**

**భద్రాచలం, మే 20, ప్రజా జ్యోతి**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విషయాలపై వేం నరేందర్ రెడ్డి తో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ సుదీర్ఘంగా చర్చించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజ యం కోసం,భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విభాగాలు కష్టపడి పని చేశాయని, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కృషి వల్ల భారీ మెజారిటీతో బలరాం నాయ క్ గెలవబోతున్నారని, వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి పట్టభద్రుల ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) ను గెలి పించేందుకు,భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంచి మెజా రిటీ తీసుకొచ్చే విధంగా పనిచేయాలని, వేం నరేందర్ రెడ్డి బుడగం శ్రీనివాస్ కి సూచించారు.

## కష్టపడి చదివి విద్యార్థులు లక్ష్యాలను చేరుకోవాలి



**మణుగూరు రూరల్, మే 20, ప్రజాజ్యోతి**

సింగరేణి ఏరియా పీవీ కాలనీ లోని భద్రాద్రి స్టేడియం లో ఉన్న. క్రీడ మైదానానికి సరదాగా ఆటలు ఆడటం కోసం వచ్చిన చిన్నారులను మణుగూరు ఏరియా టి బి జి కె యస్ ఇన్ చార్జి నాయకులు నాగెల్లి కలిశారు. వారితో కాసేపు ముచ్చటించి వేసవి సెలవులను సరదాగా గడుపుతున్న వారిని అభినందించారు.. మరి కొద్దీ రోజుల్లో పాఠశాలలు ప్రారంభం కానున్నాయని ప్రతి విద్యార్థి కష్ట పడి చదివి అనుకున్న లక్ష్యాలు చేరుకొని తల్లి దండ్రులు కన్న కలలు నెరవేర్చాలని ఆదిశగా ప్రతి విద్యార్థి సాధన చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.. ఈ నెల 27 న తెలంగాణా రాష్ట్రంలో ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎన్నికలు జరుగనున్నాయని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ తాతయ్య దీవెనలతో ఏనుగుల రాకేష్ రెడ్డి ఎన్నికల బరిలో నిలిచారని అయన ఏంతో ఉన్నతమైన చదువులు చదివి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచారని, సమాజ సేవాల ద్వారా పేద ప్రజలకు వెన్ను దన్నుగా నిలిచారని ఆలాంటి విద్యావేత్తను ప్రతి చిన్నారి, చిన్నారులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదివి కుటుంబానికి సమాజానికి కీర్తి ప్రతిష్టలను తీసుక రావాలని తెలియ చేశారు. మీ తల్లిదండ్రుల్లో ఎవరికైనా గ్రాడ్యుయేట్ ఓటు ఉంటే తప్పనిసరిగా అన్ని అర్హతలు ఉన్న విద్యావంతుడు బహుముఖ ప్రజ్ఞాశాలి ఏనుగుల రాకేష్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేపించాలని చిన్నారులకు అయన తెలియ చేశారు.

## డాక్టరేట్ పొందిన ఆదివాసీ మహిళను సత్కరించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు




**భద్రాచలం, మే 20, ప్రజాజ్యోతి**

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం డీఈడీ కళాశాలలో లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో ఆమె డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆదివాసీ మహిళ కుంజా బేబిని శాలువాతో సత్కరించిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ కార్యక్రమంలో రత్నం రమా కాంత్,చింతాడి రామకృష్ణ, జాస్తి గంగాభారతీ, పిట్టల లక్ష్మి కాంతం, కేతినేని లలిత, మాజీ ఎంపీటీసీలు మాన కోర్స జ్యోతి,ఒగ్గే అనురాధ,సీతా, రసూల్ బి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు వేడుక



**భద్రాచలం, మే 20, ప్రజాజ్యోతి**

జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అజీమ్ ఆధ్వర్యంలో భద్రాద్రి రాముల వారి ఆలయంలో కుటుంబ సభ్యుల పేరు మీద ప్రత్యేక పూజలు జరిపించి తర్వాత కేక్ కట్టింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు మరియు ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు కోటి, పేరం రమేష్, శ్రీను ,, భూక్యా రవి , మధు తదితరులు పాల్గొని రాబోయే చిత్రం దేవర ఘన విజయం సాధించాలి అని దేవుడిని ప్రార్థించారు.

## బెస్ట్ అవైలబుల్ పథకం ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**- ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్**

*భద్రాచలం, 20 మే, ప్రజాజ్యోతి:*



2024 –25 విద్యా సంవత్సరం నకు గాను బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు 3,5,8 వ తరగతులలో ప్రవేశం కొరకు దరఖాస్తులను కోరుచున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. పథకం నందు 3 వ తరగతికి (61) సీట్లు, 5 వ తరగతికి (30) సీట్లు, మరియు 8 వ తరగతికి (30) సీట్లుతో కలిపి 121 కలవని ఆయన అన్నారు. ఇట్టి ప్రవేశము నకు దరఖాస్తు ఫారములు సహాయ గిరిజన సంక్షేమ అధికారి దమ్మపేట, భద్రాచలం, ఇల్లందు, కార్యాలయంల నుండి మరియు డిడి ట్రైబల్ వెల్ఫేర్, ఐటిడిఏ భద్రాచలం కార్యాలయం నుండి పొందవచ్చునని, ఇట్టి ఫారమునకు విద్యార్థి యొక్కకు లం, నివాసం మరియు తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 1,50,000/ –లోపు గ్రామీణ ప్రాంతాల వారు మరియు రూ. 2,00,000/–లోపు పట్టణ ప్రాంతాల వారు కలిగి ఉన్న వార్షిక (మీ సేవ )ధ్రువీకరణ పత్రాలు దరఖా స్తుకు జతపరిచి వచ్చేనెల జూన్ 6 వ తేదీ లోపు, ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం నందు సమర్పించ వలెనని, ఇట్టి ప్రవేశము నకు ఎంపిక లాటరీ పద్ధతి లో 12 జూన్ ఐటీడీఏ భద్రా చలం కార్యాలయము నందు నిర్వహించబడునని ఆయన అన్నారు. ఆసక్తిగల గిరిజన విద్యార్థిని, విద్యార్థులు పైన తెలిపిన గడువు తేదీ లోపు తమ దర ఖాస్తులను గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ భద్రాచలం కార్యాల యం నందు మాత్రమే సమర్పించాలని ఆయన తెలిపారు.

## ఆర్చరీలో క్రీడాకారులు జాతీయ స్థాయిలో పథకాలు సాధించాలి

*కొత్తగూడెం క్రైమ్, మే 20, ప్రజాజ్యోతి:*




పాల్వంచ మినీ స్టేడి యంలో నిర్వహిస్తున్న కోల్ ఇండియా ఉచిత ఆర్చరీ (విల్లు విద్య) శిక్షణ కేంద్రానికి 3. 50 లక్షల విలువ గల రిజర్వ్ బౌ నీ ఆర్చరీ కోచ్ టి కళ్యాణ్ కు అందజేసిన ట్లు జిల్లా యువజన క్రీడ ల అధికారి ప్రకట నలో తెలిపారు. ఈ సందర్భంగా క్రీడ శిక్షణ పరికరాలను ఉపయోగిం చుకొని క్రీడాకారులు జాతీయస్థాయిలో పథకాలు సాధించాలని వారు కోరారు. ప్రస్తుతం 38 మంది క్రీడాకారులు ఆర్చరీ శిక్షణ పొందుతున్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామ రెడ్డి, సూపర్డెంట్ ఉదయ్ కుమార్, సీనియర్ క్రీడాకారులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకు ఓటు వేసి మల్లన్నను గెలిపించాలి : ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

*భద్రాచలం, మే 20, ప్రజాజ్యోతి*




సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 27న జరగ బోయే వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాల పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన భద్రాచలం మండల బూత్ కమిటీ ఇన్చార్జులు మరియు సభ్యులతో సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రా వు మాట్లాడుతూ 27వ తారీకున జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మర్ మల్లన్న హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రత్నం రమాకాంత్, రమేష్ గౌడ్,నర్రా రాము,చింతాడి రామకృష్ణ,భీమవరపు వెంకటరెడ్డి, బండారు నాగేశ్వర్ రావు, మహిళ నాయకురాలు జాస్తి గంగాభారతీ, పిట్టల. లక్ష్మి కాంతం, కేతినేని లలిత, మానే కమల, బోడా మణి, ఒగ్గే అనురాధ, సీతా, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు నిషేధిత మావోయిస్టు సభ్యుల లొంగుబాటు







*కొత్తగూడెం క్రైమ్, మే 20, ప్రజాజ్యోతి*

నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు ఒక గ్రామ కమిటీ ఇన్చార్జి లొంగి పోయినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రకటనలో తెలిపారు. కోవాసి గంగా 2009 సంవత్సరంలో మావోయిస్టు పార్టీ 2009 సంవత్సరంలో మావోయిస్టు పార్టీ పట్ల ఆకర్షితుడై ఏటూర్ నాగారం టు మహాదేవపూర్ ఏరియా కమిటీ సభ్యుడు కోవాసి గంగ, విమలగూడ కిష్టారం ఇంచార్జ్ థర్, సోడి ఉంగి ఝాన్సీ కలుమ రుద్ర అను ముగ్గురు సిఆర్పిఎఫ్ 81బిఎన్ 141 బి ఎన్, 141 బి ఎన్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. కోవా సిద్ధంగా 2009 సంవత్సరంలో మావోయిస్టు పార్టీ పట్ల ఆకర్షితుడై ఏటూర్ నాగారం టు మహాదేవపూర్ ఏరియా కమిటీ తో మావోయిస్టు పార్టీ పట్ల ఆకర్షితుడే ఏటూరు నాగారం- మహాదేవపూర్ ఏరియా కమిటీ తో సుమారు గా ఏరియా కమిటీలో మలేషియా సభ్యుడిగా చేరి 2017లో ఏ సీఎం గా పదోన్నతి పొందాడు. ప్రస్తుత మావోయిస్టు పార్టీ మద్దతుల పట్ల విరక్తి చెంది లొంగిపోవాలని నిర్ణయించుకుని పోలీసుల ఎదుట లొంగిపోయారు. నిషేధిత మావోయిస్టు పార్టీ ఎటునాగారం–మహాదేవపూర్ ఏరియా కమిటీలో దళ సభ్యులుగా చేరి అదే కమిటీకి సభ్యుడుగా పనిచేస్తున్న కోవాసి గంగ వివాహం చేసుకున్నారు. మా వోయిస్టు పార్టీ పద్ధతులు నచ్చక మెరుగైన జీవితాన్ని గడపడానికి తన భర్తతో కలిసి పోలీసుల ఎదుట నింగి పోవడం జరిగిందన్నారు. కలను బుర్ర తన చిన్న వయసు లోనే అనగా 22 సంవత్సరంలో నిషేధిత మావోయిస్టు పార్టీలో మలేషియా సభ్యుడిగా చేరి ఒక సంవత్సరం తర్వాత చైతన్య నాట్యమండలి లో 10 సంవత్సరాల పాటు కళాకారుడిగా, గాయకుడిగా పనిచేశారు. ప్రస్తుతం పుట్టపాడు గ్రామం డి ఏ కె ఎం ఎస్ మరి అధ్యక్షుడిగా పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా నిషేధిత మావోయిస్టు పార్టీ ఆదివాసి ప్రజల్లో ఆదరణ నమ్మకం కోల్పోయి ఛత్తీస్గఢ్ ప్రాంతానికి మాత్రమే పరిమితమైంది. కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా కమిటీలను ఏర్పాటు చేసి బలవంతపు వసూళ్లే లక్ష్యంగా పనిచేస్తూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్నారు ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఈ విషయాలన్నింటిని గ్రహించిన ఈ ముగ్గురు పార్టీని వీడి పోలీసులు ఎదుట లొంగిపోయారు. మావోయిస్టు పార్టీ నాయకుల వేధింపులు భరించలేక చాలామంది దళసభ్యులు లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. జిల్లా పోలీసులు ఏర్పాటుచేసిన ఆపరేషన్ చేయుట కార్యక్రమం ద్వారా కౌన్సిలింగ్ నకు హాజరైన కుటుంబ సభ్యులు మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న వారిని బయటకు తీసుకు రావడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. లొంగిపోయి సాధారణ జీవితం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా కానీ స్వయంగా కానీ తమ దగ్గరలో గల పోలీస్ స్టేషన్లో గాని ఉన్నతాధికారులను గాని సంప్రదించాలని వారు కోరారు. లొంగిపోయే దళ సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందజేయవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందన్నారు.

## సూపర్ ఫాస్ట్ ఈవో

**- ఒక్క ఫోన్ కాల్ తో సమస్య పరిష్కారం చేసిన పంచాయతీ అధికారి**

**- డ్రైనేజీ మీద చేపట్టిన అక్రమ కట్టడం తొలగింపు**

*భద్రాచలం, 20 మే, ప్రజా జ్యోతి*





భద్రాచలం పట్టణంలోని రామాలయ సమీపంలో గుంటూరు సత్రం ఎదురు వీధిలో డ్రైనేజీ మీద అక్రమంగా ఇంటి నిర్మాణాన్ని చేస్తున్న వారిపై స్థానికులు భద్రాచలం పంచాయతీ అధికారి శ్రీనివాస్ కు చరవాణి ద్వారా సమాచారం ఇవ్వగా, వెంటనే స్పందించిన ఈవో శ్రీనివాస్ ఆక్రమిత స్థలానికి చేరుకొని తన సిబ్బందితో డ్రైనేజీ మీద కడుతున్న నిర్మాణాన్ని తొలగించి తన నిబద్ధతను చాటుకున్నారు. గత కొంతకాలంగా ఇక్కడ డ్రైనేజీ మీద అక్రమంగా మూసివేసే విధంగా ఇంటి నిర్మాణం జరుగుతుండటంతో, చుట్టుపక్కల నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు, మురికి నీరు నిల్వ ఉండి పరిసర ప్రాంతాలంతా బురదమయమయి స్థానిక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండగా, ఈ సమస్యను పంచాయతీ అధికారి దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి పరిష్కరించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు. పంచాయతీ పరిధిలో ఏదైనా సమస్య వస్తే కార్యాలయానికి వెళ్లి పలుమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించే అధికార యంత్రాంగం ఉన్న ఈ రోజుల్లో కూడా స్థానికులు చేసిన ఒక ఫోన్ కాల్ తో స్పందించి దగ్గరుండి అక్రమ కట్టడాలను తొలగించి సమస్యను పరిష్కరింపజేయడం అనేది చాలా సంతోషించదగ్గ విషయమని అభిప్రాయపడుతున్న భద్రాద్రివాసులు.

## మహా మయూర ప్రతిభా పురస్కారం అందుకున్న పూజారి జ్యోతి







*మణుగూరు రూరల్, మే 20, ప్రజాజ్యోతి:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు కి చెందిన పూజారి జ్యోతికి గాయని గా కళారంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా మహా మయూర ప్రతిభా పురస్కారాన్ని అందచేశారు. ఏఎన్ఎస్ 24 టీవీ మరియు ఎస్ఎస్. ఆర్. కె 3ఇ ఆర్ట్ అకాడమి నిర్వాహకులు సౌత్ సెంట్రల్ రైల్వే ఇన్స్టిట్యూట్ మౌలాలి, సికింద్రాబాద్ రైల్వే నిలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డుల ప్రదానోత్సవంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి మహా మయూర పురస్కారాలను అందచేశారు. ముఖ్య అతిథులుగా సీనియర్ సినీ దర్శకులు గోపాల కృష్ణ, నిర్వాహకులు టీవీ అశోక్ కుమార్,అనుమాండ్ల నాగరాజు,వనపర్తి పద్మావతి, డా. కృష్ణ,స్టార్ మా సింగర్ వెంకటేష్ చేతుల మీదుగా అవార్డు గ్రహీతలకు మెమెంటో,పురస్కార పత్రాన్ని అందజేశారు. కళారంగంలో గాయనీగా పలు కార్యక్రమాలు, ప్రదర్శనలు ఇస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న పూజారి జ్యోతి కి మహా మయూర ప్రతిభా పురస్కారాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉంది అని, తనకు ఈ అవార్డు కు ఎంపిక చేసిన నిర్వాహకులకు, అలాగే పట్టణ ప్రజలకు, కళాభిమా నులకు పూజారి జ్యోతి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు.

ఇదే విధంగా కొన్ని కళారంగ సంస్థల నుండి ఉత్తమ గాయనీ గా, ఉత్తమ మహిళగా, ఉత్తమ ప్రోగ్రాం ఆర్గనైజర్గా పలు అవార్డులు అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని పూజారి జ్యోతి తెలిపారు.